ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 11.04.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచం ఈనాడు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో హిందూ మహాసముద్ర దేశాలు సంక్షోభ సమయాలకు సిద్ధంగా ఉండాలని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అన్నారు.

2. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణలకు ముగింపు పలికేందుకు అమెరికా, ఇరాన్ దేశాలు ఈరోజు ఇస్లామాబాద్‌లో ప్రత్యక్ష చర్చలు జరపనున్నాయి.

3. సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఈరోజు దేశం ఆయనకు నివాళులర్పిస్తోంది.

4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న గౌహతిలో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై రాజస్థాన్ రాయల్స్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

------------------------

**JAISHANKAR - CONFERENCE**

ప్రపంచం ఈనాడు అనేక వాళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో హిందూ మహాసముద్ర దేశాలు సంక్షోభ సమయాలకు సిద్ధంగా ఉండాలని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అన్నారు. మారిషస్‌లో జరిగిన 9వ హిందూ మహాసముద్ర సదస్సులో ప్రసంగిస్తూ జయశంకర్, ప్రపంచం మరింత విచ్ఛిన్నం అయ్యే పరిస్థితులు ఉన్నప్పటికీ, హిందూ మహాసముద్ర దేశాలు మరింత సమైక్యంగా ఉండేందుకు ప్రయత్నించాలని మంత్రి అన్నారు. ప్రస్తుతం చోక్‌పాయింట్లు

ప్రపంచానికి ఒక పెద్ద ఆందోళనగా మారాయని, వీటిని అధిగమించాల్సిన అవసరం కీలకమని అని చెప్పారు.
పశ్చిమ ఆసియాలోని పరిస్థితిపై డాక్టర్ జైశంకర్ ఆందోళన వ్యక్తం చేస్తూ సాధారణ పరిస్థితులు మళ్లీ తిరిగి రావాలని పిలుపునిచ్చారు. పౌరులు, మౌలిక సదుపాయాలు, వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరపడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు.

**S/B - JAISHANKAR**

**NSD**

--------------------------

**Jaishankar maurishas**

విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ మారిషస్ పర్యటన సందర్భంగా ఆ దేశ ప్రధానమంత్రి నవీన్ రామ్‌గూలామ్‌కు 90 ఎలక్ట్రిక్ బస్సులను అందజేశారు. సుస్థిర రవాణా కోసం న్యూఢిల్లీ చేస్తున్న కృషిలో భాగంగా, హరిత భాగస్వామ్యం ద్వారా ద్వైపాక్షిక సహకారాన్ని మరింతగా పెంపొందించాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.ఈ బస్సులు పర్యావరణ అనుకూల రవాణా పట్ల ఇరుదేశాల నిబద్ధతకు నిదర్శనమని, అలాగే భారత్ మారిషస్ మధ్య పెరుగుతున్న హరిత భాగస్వామ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని సామాజిక మాధ్యమా పోస్ట్ లో జయశంకర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఆరోగ్య సంరక్షణ సహకారంలో కూడా ఒక ముఖ్యమైన ముందడుగు వేసింది. పోర్ట్ లూయిస్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఆసుపత్రిలో మారిషస్ మొట్టమొదటి ప్రత్యేక రీనల్ renal transplant విభాగాన్ని కూడా డాక్టర్ జైశంకర్ ఈ సందర్భంగా ప్రారంభించారు.

**S/B - JAISHANKAR**

**NSD**

--------------------------

**SONOWAL REVIEW MEET**

ప్రపంచం సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, భారతదేశ సముద్ర రంగం పటిష్టంగా, సమర్థవంతంగా కొనసాగుతోందని ఓడరేవులు, నౌకా రవాణా, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు. సాధ్యమైన అన్ని విధాలుగా వాణిజ్య ప్రయోజనాలను పరిరక్షించడానికి, భౌగోళిక రాజకీయ పరిస్థితుల ప్రభావానికి లోనుకాకుండా సప్లై చేయిన్ ను పటిష్టపరిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. కాగా సముద్ర రంగంపై మంత్రి అధ్యక్షతన నిన్న ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. పశ్చిమ ఆసియా సంక్షోభం మధ్య కూడా సకాలంలో ఇతర దేశాలతో చర్చలు జరుపుతూ, నిరంతర పర్యవేక్షణ కారణంగా ప్రధాన ఓడరేవులలో ఉన్న దాదాపు 90 శాతం సరుకులను ఇప్పటికే రవాణా చేయగలిగామని సోనో వాల్ తెలిపారు. సమన్వయంతో, చురుకైన చర్యలు తీసుకోవడం వల్ల వాణిజ్యంపై కనీస ప్రభావంతో ఓడరేవు కార్యకలాపాలు వేగంగా స్థిరపడ్డాయని మంత్రి తెలిపారు.

**NSD**

---------------------------

**US - IRAN TALKS**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణలకు ముగింపు పలికేందుకు అమెరికా, ఇరాన్ దేశాలు ఈరోజు ఇస్లామాబాద్‌లో ప్రత్యక్ష చర్చలు జరపనున్నాయి. అమెరికా ప్రతినిధి బృందానికి ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ నాయకత్వం వహిస్తుండగా, వారితో పాటు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్, సలహాదారు జారెడ్ కుష్నర్ కూడా పాల్గొంటున్నారు. ఇరాన్ తరపున పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాగర్ గాలిబాఫ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇరాన్ అణు శుద్ధి కార్యక్రమం, బాలిస్టిక్ క్షిపణుల అభివృద్ధి, హోర్ముజ్ జలసంధి పరిస్థితులపై ఈ చర్చల్లో దృష్టి సారించే అవకాశం ఉంది.

**NSD**

---------------------------

**ISRO - GAGANYAAN**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ గగన్‌యాన్ మిషన్ కోసం రెండవ ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్ట్ ను ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో విజయవంతంగా నిర్వహించింది. కాగా వ్యోమగాములు ప్రయాణించే క్రూ మాడ్యూల్ సురక్షితంగా భూమికి చేరుకోవడానికి ఈ వ్యవస్థ అత్యంత కీలకం. ఈ విజయంపై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఇస్రోను అభినందించారు. భారతదేశపు మొట్టమొదటి మానవ అంతరిక్ష యాత్ర గగన్ యాన్ ను 2027లో శ్రీహరికోట నుండి ప్రయోగిస్తారు.

**NSD**

---------------------------

**Jitendra Singh**

దేశీయంగా అభివృద్ధి చేసిన ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్, భారతదేశ ఇంధన భద్రత ప్రయాణంలో ఒక ప్రధాన మైలురాయి అని శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. న్యూఢిల్లీలో నిన్న జరిగిన వక్తవ్య 2026 సదస్సులో మంత్రి పాల్గొని ప్రసంగించారు. దీర్ఘకాలిక స్వచ్ఛ ఇంధన లక్ష్యాలను సాధించడంలో, దేశ సామర్థ్యాన్ని బలోపేతం చేయడంలో ఈ అభివృద్ధి కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి అన్నారు. గత దశాబ్ద కాలంలో అంకుర పరిశ్రమల సంఖ్య రెండు లక్షలకు పైగా చేరడంతో, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అగ్రగామి స్టార్టప్ దేశాలలో భారత్ ఒకటిగా నిలిచిందని జితేంద్ర సింగ్ తెలియజేశారు. ఈ స్టార్టప్‌లు దాదాపు 50 శాతం టైర్-2, టైర్-3 నగరాల నుంచే వస్తున్నాయని, అంకుర పరిశ్రమల వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం పెరుగుతోందని కూడా జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**JYOTIBA PHULE**

సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఈరోజు దేశం ఆయనకు నివాళులర్పిస్తోంది. 1827లో మహాత్మపూలే ఇదే రోజున జన్మించారు. ఆయన భార్య సావిత్రి పూలతో కలిసి కుల వ్యవస్థ , అంటరానితనం నిర్మూళన కోసం పోరాటంతో పాటు మహిళా

విద్యా సాధికారత కోసం కూడా కృషి చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ భవన సముదాయంలో ప్రేరణస్థల్ వద్ద రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఇతర పార్లమెంటేరియన్లు ప్రతినిధులు జ్యోతిబాపూలకు పుష్పాంజలి ఘటిస్తారు. ఈ సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**NSD**

---------------------------

**Tribal**

దేశవ్యాప్తంగా షెడ్యూల్డ్ తెగల వర్గాలకు సాధికారత కల్పించడంలో నేషనల్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ NSTFDC కీలక పాత్ర పోషిస్తుందని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరం అన్నారు.నిన్న న్యూఢిల్లీలో జరిగిన NSTFDC 25వ వ్యవస్థాపక దినోత్సవంలో మంత్రి ప్రసంగిస్తూ, ఈ కార్పొరేషన్ గిరిజన పారిశ్రామికవేత్తలకు అవకాశాలు కల్పిస్తున్నాయి తెలిపారు. ప్రజల కేంద్రీకృత విధానాన్ని తెలియజేస్తూ.., గిరిజన లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని అందించడంపై కార్పొరేషన్ దృష్టి సారిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మంత్రి, లబ్ధిదారులకు 16 లక్షలకు పైగా రుణాలను కార్పొరేషన్ మంజూరు చేసిందని, ఇప్పటివరకు మొత్తం 4 వేల కోట్ల రూపాయలకు పైగా రుణాలను అందజేసిందని ఓరం తెలిపారు.

**NSD**

---------------------------

**Myanmar**

విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ నిన్న నయ్ పీ తావ్‌లో మయన్మార్ కొత్త ప్రభుత్వ ప్రతినిధులను కలిశారు. మయన్మార్ ఉపరాష్ట్రపతి యూ న్యే సా, డా నాన్ నీ నీ ఆయే ,విదేశాంగ మంత్రి యూ టిన్ మాంగ్ స్వే మంత్రి సమావేశమయ్యారు. మయన్మార్‌తో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి భారతదేశం కట్టుబడి ఉందని సోషల్ మీడియా పోస్ట్‌లో మంత్రి పేర్కొన్నారు. భారత్ మయన్మార్ శతాబ్దాల నాటి సంబంధాలు

కలిగిన సన్నిహిత భాగస్వాములని, అలాగే భూ సముద్ర పొరుగు దేశాలని ఆయన గుర్తుచేసుకున్నారు.

**NSD**

---------------------------

**Vande Bharat express**

2025-26 ఆర్థిక సంవత్సరంలో వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లలో దాదాపు 3.98 కోట్ల మంది ప్రయాణించారు. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో 2.97 కోట్ల మంది ప్రయాణికులతో పోలిస్తే ఇది దాదాపు 34 శాతం వార్షిక వృద్ధిని ప్రతిబింబిస్తుంది. దేశవ్యాప్తంగా ప్రయాణికుల్లో వేగవంతమైన సౌకర్యవంతమైన ఆధునిక రైలు ప్రయాణం పట్ల పెరుగుతున్న ప్రాధాన్యతను ఈ పెరుగుదల తెలియపరుస్తుందని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు లక్ష ట్రిప్పుల ద్వారా 9.1 కోట్లకు పైగా ప్రయాణికులకు సేవలు అందించిందని మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

**NSD**

---------------------------

**UTTARAKHAND-CENSUS**

ఉత్తరాఖండ్‌లో జనాభా గణన 2027' మొదటి దశ నిన్న లాంఛనంగా ప్రారంభమైంది. ఆ రాష్ట్ర గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ గుర్మీత్ సింగ్ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్వీయ గణన విధానం ద్వారా తమ వివరాలను డిజిటల్‌గా నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని ఇళ్ల జాబితా, గృహ గణన పనులు ప్రారంభమయ్యాయి. 'డిజిటల్ ఇండియా' లో భాగంగా తొలిసారిగా, జనాభా గణన అధికారి ఇళ్లకు రాకముందే, పౌరులకు తమ సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. ఈ స్వీయ గణన సౌకర్యం ఈనెల 10 నుండి ఏప్రిల్ 24 వరకు అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు. ఆ తర్వాత ఏప్రిల్ 25 నుండి మే 24 వరకు జనాభా గణన సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సమాచారాన్ని సేకరిస్తారని అధికారులు తెలిపారు. కచ్చితమైన జనాభా గణన సమాచారం రాష్ట్ర ప్రభుత్వానికి మెరుగైన విధానాలను రూపొందించడంలో సహాయపడుతుందని, అలాగే పథకాల ప్రయోజనాలు చివరి మైలు వరకు చేరేలా చూస్తుందని

ముఖ్యమంత్రి అన్నారు. ఆ రాష్ట్ర జనగణన శాఖ మంత్రి మదన్ కౌశిక్ కూడా స్వీయ గణన ద్వారా తన సమాచారాన్ని నమోదు చేసి, జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ ప్రయత్నంలో రాష్ట్ర పౌరులు ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**NSD**

--------------------------

**REV NT.IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న గౌహతిలోని బర్సపరా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై రాజస్థాన్ రాయల్స్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 202 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్, 18 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి 202 పరుగులు చేసి విజయాన్ని సాధించింది. అంతకుముందు టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్ ఫీల్డింగ్ ఎంచుకోవడంతో, మొదట బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది.

**NSD**

--------------------------

**JEETENDRA:MS NP-I**

**10.04.2026**

**JUAL ORAM- NSTFDC(FOR AAJ SAVERE & MORN 11.04.2026)**

Union Tribal Affairs Minister Jual Oram has highlighted the transformative role played by the National Scheduled Tribes Finance and Development Corporation (NSTFDC) in empowering Scheduled Tribe communities across the country. Addressing the 25th foundation day of NSTFDC in New Delhi yesterday, Mr Oram called the corporation as a catalyst for Tribal Entrepreneurship. Emphasizing its people-centric approach, he underscored the Corporation's focus on providing collateral-free financial assistance, ensuring wider access among tribal beneficiaries. The Minister reiterated that NSTFDC's vision goes beyond job creation, aiming to foster entrepreneurship and enable individuals to become job providers rather than job seekers. Talking to media, Mr Oram said that the Corporation has extended over 16 lakh loans to beneficiaries, with total disbursements exceeding more than 4 thousand crore rupees to date.

**S/B- - JUAL ORAM ( in NSD Group)**
**<><><>SHIVANG/BISHAL/MAIL/2322HRS**

**JEETENDRA:MS NP-I**
**10.04.2026**
**RAILWAYS-VANDE BHARAT**

Nearly 3.98 crore passengers travelled through Vande Bharat Express trains in Financial Year 2025-26, marking a remarkable surge in passenger patronage on the network. This reflects year-on-year growth of nearly 34 percent from 2.97 crore passengers in Financial Year 2024-25. Ministry of Railways said that the rise highlights the growing preference for fast, comfortable, and modern rail travel among passengers across the country. It added, the Vande Bharat Express has served over 9.1 crore passengers through one lakh trips since its inrtoduction.

Vande Bharat Express, India's first indigenously designed and manufactured semi-high-speed train, was launched on the New Delhi-Varanasi route in February 2019. The New Delhi-Varanasi route remains the busiest, having recorded over 73 lakh passengers so far. Further strengthening long-distance connectivity, Indian Railways introduced the Vande Bharat Sleeper service in January 2026. It has carried over 1.21 lakh passengers across 119 trips, achieving an occupancy rate of over 100 percent in just the first three months of operation.

**<><><> ANAND/RISHU/2252HRS**

**BS EP I**
**10.4.26**
**JAISHANKAR - CONFERENCE**

External Affairs Minister Dr S Jaishankar today said the global order is undergoing a period of profound transition and Indian Ocean nations must plan for stormy days. Addressing the 9th Indian Ocean Conference in Mauritius, the Minister said that the world may be more fragmented but Indian Ocean nations must seek to be more cohesive. He stressed that chokepoints are now a great global anxiety and overcoming the controlled mindset is essential for the wellbeing for the international economy.

Dr Jaishankar expressed concern over the situation in West Asia, calling for early return to normalcy. He firmly opposed the targeting of civilians, infrastructure and commercial shipping. He said it is essential that

navigation remains safe and unimpeded.

The External Affairs Minister said global trends are a reality that cannot be ignored. He said the world is more competitive, fractured, and inward looking than in the past. The benefits of globalisation are today overshadowed by the temptation to leverage and the temptation to weaponise. As a result, the world is in a quest for greater resilience and are seeking trusted partners.

Dr Jaishankar called for collective resilience in the Indian Ocean nations. He said that in the last decades, the focus was on overcoming the artificial barriers of the colonial era. He added that this meant deeper regional cooperation, stronger economic linkages, rebuilding of connectivity and revival of traditions.

**<><>Suparna/2046 hrs**

**JEETENDRA NP-I 10.04.2026**

**UTTARAKHAND-CENSUS**

The first phase of 'Census 2027' formally began in Uttarakhand today with Governor Lt Gen (retd) Gurmit Singh and Chief Minister Pushkar Singh Dhami registering their details digitally through the 'self-enumeration' facility. Under the program, house listing and house enumeration work has begun in the state. For the first time under 'Digital India', citizens have been given the opportunity to enter their information online before a census officer visits their homes. Officials said that this facility of self-enumeration will be available from April 10 to April 24 and after this, from April 25 to May 24, the census workers will go door to door to collect the data. Chief Minister said that accurate census data will help the state government formulate better policies and ensure the benefits of schemes reach the last mile. He called on the people of the state to join forces with the census mascots - 'Pragati' (Progress) and 'Vikas' (Development) - to make this campaign a success.State Census Minister Madan Kaushik also entered his information through the self-enumeration and appealed to the state's citizens to participate enthusiastically in this nationally important effort.

**PTI/0126HRS**

**JEETENDRA NP-I 10.04.2026**

**NT. JAISHANKAR-MAURITIUS**

External Affairs Minister Dr. S Jaishankar, during his high-level visit to Mauritius, handed over 90 electric buses to Prime Minister Navin Ramgoolam, emphasising New Delhi's push for sustainable transport and deepening bilateral cooperation through a green partnership initiative. In a social media post today, Dr. Jaishankar said the buses symbolise a shared commitment to eco-friendly mobility and reflect the growing Green Partnership between the two nations. Further strengthening ties beyond infrastructure, the visit also marked a significant step in healthcare cooperation. Dr. Jaishankar inaugurated Mauritius's first dedicated renal transplant unit at Jawaharlal Nehru Hospital in Port Louis, a project seen as a milestone in the island nation's medical capabilities and India's long-standing development partnership.He described it as a transformative moment for patients and families in Mauritius, calling it both a medical and humanitarian achievement. Dr. S Jaishankar participated in the 9th Indian Ocean Conference in Port Louis, a key platform convened to discuss maritime security, regional stability and sustainable economic development in the Indian Ocean region.

**ANI/0145HRS**

**SHUKLA** **MP-II**
**11.04.2026**

**US - IRAN TALKS**

The United States and Iran will hold direct talks in Islamabad today to end weeks of conflict in West Asia region. The US delegation will be led by Vice President JD Vance, alongside US President Donald Trump’s special envoy Steve Witkoff and adviser Jared Kushner. Iran will be represented by Parliament Speaker Mohammad Bagher Ghalibaf. He is among the highest-ranking officials remaining in leadership following Israeli strikes that reportedly killed several senior figures, including Supreme Leader Ayatollah Ali Khamenei. Talks are expected to focus on Iran’s nuclear enrichment programme, ballistic missile development, and the Strait of Hormuz, where hundreds of oil tankers remain stranded or delayed. The negotiations follow a two-week ceasefire window announced by President Trump after

what the administration described as a decisive military campaign against Iran. The strategic Strait of Hormuz remains a key point of tension. Iran is also seeking guarantees of a more permanent end to hostilities, beyond the limited ceasefire framework currently on offer from the US. Tehran has proposed a 10-point framework calling for control over the Strait of Hormuz, withdrawal of US forces from regional bases, recognition of its right to enrich uranium, and an end to Israeli strikes on Hezbollah in Lebanon. US officials have said the proposal is not aligned with Washington's position, though President Trump has described it as "a workable basis on which to negotiate." A White House official, however, said key demands fall outside the US framework. Washington had earlier circulated a 15-point proposal addressing nuclear and missile restrictions as well as maritime security.In addition to US-Iran talks, Israel-Lebanon negotiations are also expected to begin next week at the State Department in Washington - a potential boost to West Asia ceasefire efforts. This came after Israeli Prime Minister Benjamin Netanyahu said that he has authorised direct negotiations with Lebanon "as soon as possible" aimed at disarming Iranian-backed Hezbollah militants and establishing relations between the neighbours.

**NET/AGENCIES/0546**

**SHUKLA MP-I**
**11.04.2026**
**JYOTIBA PHULE**

The nation pays homage to social reformer and activist Mahatma Jyotiba Phule on his Birth Anniversary today. Born on this day in 1827, Mahatma Phule along with his wife Savitri Phule had championed the cause of women's education and empowerment besides fighting for removal of caste system and untouchability.

President Draupadi Murmu, Vice President CP Radhakrishnan, Prime Minister Narendra Modi, Lok Sabha Speaker Om Birla and other prominent parliamentarians and dignitaries will pay floral tributes to Jyotiba Phule at Prerna Sthal in Parliament House premises.

A number of functions have been organised in different parts of the country to mark the occasion.

**NET/CB/0552**

**SONOWAL REVIEW MEET**

Ports, Shipping and Waterways Minister Sarbananda Sonowal said that India's maritime sector remains robust and efficient, even in the face of global challenges. The Minister added that the government remains committed to protecting trade interests by all means possible and ensuring that supply chain remains sustainable without getting affected by geopolitical situations. Chairing a high-level review meeting, Mr Sonowal said that timely intervention and continuous monitoring has led to the clearance of nearly 90 percent of backlog cargo across major ports amid West Asia crisis. The Minister said that coordinated and proactive measures ensured rapid stabilisation of port operations with minimal impact on trade.

**<><>BHANU/RISHU/2101**

**JEETENDRA NP-II 10.04.2026**

**REV NT.IPL**

In IPL Cricket, Rajasthan Royals defeated Royal Challengers Bengaluru by six wickets at Barsapara Cricket Stadium in Guwahati tonight. Chasing a victory target of 202 runs, Rajasthan Royals made 202 runs for the loss of four wickets in 18 overs. Opting to bat first, Royal Challengers Bengaluru scored 201 runs losing 8 wickets in the stipulated 20 overs. Earlier, Rajasthan Royals have won the toss and have opted to field.

**CRICBUZZ/0004HRS**

**SHUKLA MP-I 11.04.2026**

**ISRO - GAGANYAAN**

Indian Space Research Organisation (ISRO) has successfully conducted the second integrated air drop test (IADT-02) for the upcoming Gaganyaan mission at Sriharikota in Andhra Pradesh. The system is essential to ensure safe recovery of the crew module -- the capsule in which astronauts sit during a human flight. After the module's release, a

parachute system, comprising 10 parachutes, was deployed, helping the capsule decelerate to a safe splashdown speed. The IADT-02 follows the successful completion of the first IADT, which took place on August 24, 2025 at the Satish Dhawan Space Centre in Sriharikota. In the first IADT, a 4.8-tonne dummy crew module was dropped from a height of three km by a Chinook helicopter. Air drop tests recreate the last leg of a spacecraft's return to the Earth. An aircraft or helicopter drops the spacecraft from a height to test various systems under different scenarios. These are the deployment of the parachute system in case the mission is aborted mid-flight, system performance when one parachute fails to open, and the spacecraft's orientation and safety during splashdown.

Union Minister Jitendra Singh congratulated the ISRO for successfully conducting the test. India’s first human spaceflight will be launched from Sriharikota in 2027.

**PTI/0640**